






పల్లవి. త్యాగములు చేసి, ప్రాణములు ఒడ్డి,
తెచ్చుకొంటిమి మన తెలంగాణ. ||త్యాగ||

అనుపల్లవి. పగ, వగలు లేని ప్రగతి మార్గములో
సాగాలి యిక ముందు తెలంగాణ. ||త్యాగ||

1. ఆదిలాబాదు అందాల సీమతో,
హైదరాబాదు, మెదక్ వరంగల్,
నిజామ, నల్గొండ, కరీము, కమ్మముతో
మెహబూబు, రంగాల - రంగుల తెలంగాణ. ||త్యాగ||

2. ఘన కాకతీయ, ప్రతాప రుద్రులతో,
మానిని రుద్రమ్మ పౌరుష జ్వాలలతో, పో
తన్న తియ్యని కవితల పంటలతో,
వెన్నెలై విరియగ మన తెలంగాణ. ||త్యాగ||

3. విద్యకు, బుద్ధికి, వన్నెల సీమగ,
ఆదర్శ, ఆనంద, అద్భుత క్షేత్రముగ,
నీతి, నియమాలతో, సమత, మమతలతో,
మేదిన వెలగాలి మన తెలంగాణ. ||త్యాగ||

4. మేత మేసే వారి మాట లెక్కించక,
చేత చేసెడి వారి శ్రమ విలువ నెఱిగి,
భూతల స్వర్గముగ తీర్చి దిద్ద వలే,
చేతు లొక్కటి చేసి తెలంగాణ. ||త్యాగ||

రమాకాంతరావు చాకలకొండ ఆదివారం, 29 జూన్ 2014

Visit: http://ramakantha.com / http://lordbalajisongs.com/